# రమ్యభారతి

సాహిత్య త్రైమాసపత్రిక

నవంబర్ 2015 – జనవరి 2016 వెల.రూ.10/-




❊ కవియూమరణించె.. ఒక 'తార' గగనమెక్కె

❊ సాహిత్యరంగం గుర్తించని రంగనాథ్

❊ సోమేపల్లి పురస్కారాల కథలు, సభ వార్తా చిత్రాలు

## అనువాద కవిత

# ❈ పడవ వాడి పాట... ❈



గాలి ఉమ్మదం...
మిన్ను కిందకి వంగింది..
హఠాత్ వర్షం-

ఉరుములు మెరుపులు..
చీకటి గిరులు-

సాగర సిగన ఏర్పడుతూ
కొత్త మేఘాలు

నేను అంగలు వేస్తున్న
ఈ సన్నని కాలువ
ఎక్కడో ఓ చోట
వరద ప్రవాహపు నది

కొండవాలుల్లో.. అంచుల్లో..
దుప్పటి కప్పినట్టుగా పొగమంచు-

మబ్బులు తొలిగి, అదృశ్యమై
వాన సవ్వడి ఆగిపోయింది.

నది ఉపరితలం..
పర్వత పాదం నుంచి మహాసముద్రం
ఆసాంతం
వెండివెన్నెల మయం-

నల్లని కొండల నడుమ నుండి
పడవవాడి పాట వినవస్తోంది!

- పి.శ్రీనివాస్ గౌడ్
9949429449

(ఆంగ్లం నుండి అనుసృజన)

చీనా మూలం: వాంగ్ వే (701-761)

మంచిమాట: అయిపోయిన దానిమీద దృష్టి పెట్టడం వృథా. చేయాల్సిన దానిమీద మనసు పెడితే విజయం తథ్యం. - వాల్టేర్

# రమ్యభారతి

సాహిత్య త్రైమాసపత్రిక

సంపాదకుడు : **చలపాక ప్రకాష్**

గౌరవ సంపాదకులు : **సోమేపల్లి వెంకట సుబ్బయ్య**

గౌరవ సలహాదారులు: **వేముల హాజరత్తయ్యగుప్త**

సంవత్సర చందా : రూ.**40/-** | జీవిత చందా. రూ.1000/-

సంపుటి: 12 సంచిక: 4

నవంబర్ 2015 - జనవరి 2016



రచనలు పంపవలసిన చిరునామా :

సంపాదకుడు, 'రమ్యభారతి' సాహిత్య త్రైమాసపత్రిక,

పి.బి.నెం.5, 11-57/1-32 రెండవ అంతస్తు, జె.ఆర్. కాంప్లెక్స్, రజక వీధి,

విజయవాడ-520 001. ఫోన్ : 92474 75975

Email: ramyabharati_quarterly@yahoo.co.in


## విషయసూచిక...


మీతో ఓ నిముషం ....................4

సోమేపల్లి పురస్కార కథలపోటీ ఫలితాలు .................... 5

సోమేపల్లి పురస్కార ప్రదానోత్సవ సభ వార్తా విశేషాలు....................6

అతడు కవరేజీ ఏరియాలో లేదు (కార్డు కథ)....................8

టోకెన్ (కార్డు కథ) ....................9

సభలు-పుస్తకావిష్కరణలు ....................10

నా కవిత ఎగిరిపోయింది (కవిత), గాడిద బరువు (కార్డు కథ) ....................11

హైకూలు .......... డా. రూప్‌కుమార్ డబ్బీకార్ ....................12

సమీక్ష ....................(శీర్షిక) ....................13

కొత్త ఆవిష్కరణలు ....................(శీర్షిక) ....................17

ఇది కథ కాదు (సోమేపల్లి పురస్కార కథ) .............. సి.ఎన్.చంద్రశేఖర్ ....................18

సాహిత్యరంగం గుర్తించని రంగనాథ్ ......(నివాళి వ్యాసం) ....................22

అభిరుచి .................... (శీర్షిక) ....................24

వర్ష బీభత్సం (కవిత) ............ ఉప్పలధడియం వెంకటేశ్వర ....................25

సభలు-సన్మానాలు ....................26

ఫలక్ (సోమేపల్లి పురస్కారం పొందిన కథ) ......... బి. కళాగోపాల్ ....................27

లేఖాభారతి ....................31

హాస్యభారతి ....................(శీర్షిక) ....................32

సభలు-సన్మానాలు ....................33

కొత్త బంధం (సోమేపల్లి పురస్కారం పొందిన కథ) .......... రాచమళ్ళ ఉపేందర్ ....................34

కార్డు కథలు .................... 38

ఆంధ్రుల గుండె చప్పుడు (కవిత) .... ఆకుల రఘురామయ్య ....................39


ముఖచిత్రం: కవియూ మరణించె- ఒక 'తార' గగన మెక్కె

**'అద్దేపల్లి రామమోహనరావు' గారికి శ్రద్ధాంజలి**

# మీతో ఓ నిమిషం...

2014 డిసెంబర్ చివర్లో ప్రముఖ సినీ నటులు, కవి, రచయిత రంగనాథ్, 2016 జనవరి మొదట్లో ప్రసిద్ధ కవి, సాహితీ విమర్శకులు డా॥ అద్దేపల్లి రామమోహనరావు గార్లు మరణించటం జీర్ణించుకోలేని విచారకర సంఘటనలు, తెలుగు సాహిత్యలోకం తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యే సందర్భం.

రంగనాథ్ తెలుగు సినీ పరిశ్రమలో ప్రసిద్ధ నటుడిగానే చాలామందికి తెలుసు. కానీ... ఆయనలో కవి, రచయిత దాగున్నాడన్న విషయం కొంతమందికే తెలిసిన విషయం. 1972 నుంచే కవితలు, కథలు రాసిన రంగనాథ్ 1982-83 కాలాల మధ్యే నాటి ఆంధ్రసచిత్రవార పత్రికలో రెండుమూడు కథలు అచ్చైనాయి. కేవలం సాహిత్యంలోని కథా, కవితా ప్రక్రియలకే పరిమితమవ్వకుండా, ఆధునిక కవితా ప్రక్రియలలో ఆయన చనిపోయే ముందువరకు 2 కవితా సంపుటాలు, ఒక నానీల సంపుటి, ఒక రెక్కల సంపుటి, 1 కథా సంపుటి వెలువరించారు. ఆయన సినిమాలకు దూరమైనా ఆయన బ్రతుకున్న చివరి కాలంలో చాలావరకు సాహిత్యానికి దగ్గరగానే ఉన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలోని సాహిత్య సభలకు అతిథిగా పాల్గొనటం, వివిధ కవిసమ్మేళనాలలో పాల్గొనటం తరుచుగా చేస్తూ సాహిత్యరంగంపై తనకున్న మక్కువని చాటుకున్నారు. ఆయన సాహిత్యరంగంపై అంతమమకారం పెంచుకున్నా,కాని దురదృష్టవాశాత్తు సాహిత్యరంగం ఆయన్ని అంతగా గుర్తించలేదు.

ఇక అద్దేపల్లి రామమోహనరావు గారిగురించి తెలుగు సాహిత్యరంగానికి ప్రత్యేకంగా పరిచయం చెయ్యనవసరం లేదు. ఆయన గురించి తెలియని తెలుగు సాహితీవేత్త, సాహితీ ప్రియుడు లేడనటం వాస్తవం. కవిగా, సాహితీవిమర్శకుడిగా, కొత్త కవుల్ని ప్రోత్సహించే గురువుగా, తన ముందుమాటలతో ఎన్నో కొత్త పుస్తకాలు వెలుగులోకి రావడానికి కారకుడిగా, సాహిత్య సభలలో ఉపన్యాసకుడిగా, ముఖ్యంగా ప్రపంచీకరణ వల్ల ఏర్పడే దుష్ప్రభావాలు ఎండగట్టే దిశగా.. ఈ ఊరు ఆ ఊరు అనే తేడా లేకుండా తెలుగు ప్రజలున్న సభల చెంత నిరంతరం.. నిరంతరం సాహిత్య పరిమళాలు వెదజల్లడం కోసం అలుపెరుగని విధంగా పరితపించిన సాహితీ యోధుడు అద్దేపల్లి. వారి గురించి ఎంత స్మరించుకున్నా తక్కువే!

ఆయన మరణాన్ని రమ్యభారతి జీర్ణించుకోలేక పోతోంది. ఇక రేపు ఉదయించాల్సిన కొత్త కలాలికి ఇప్పుడు ఎవరు ఊతమిచ్చి నడిపిస్తారు?.. లో నుండి హై కొచ్చేదే కవిత్వం అంటూ సునిశితంగా మొట్టుతూనే మరింత మెరుపు చరుపుతో ఉత్సాహపరిచే విధంగా ముందుమాటలు రాసి కొత్త పుస్తకాలు, కొత్త కలాల్ని వెలుగులోకి తీసుకొచ్చే అద్దేపల్లి తీసుకున్న బృహత్తర బాధ్యత ఇప్పుడు ఎవరు తీసుకుంటారు? ఇది ఎవరైనా భర్తీ చెయ్యగలరా? ఏమో కాలమే దారి చూపాలి! ఏది ఏమైనా తెలుగు సాహిత్య రంగం, అందులో యువ కలాల్ని తీర్చిదిద్దటంలో ఆయన చేసిన సేవ, ఏ యువ కవీ మర్చిపోలేడు. వాళ్ళు బ్రతికి రాస్తున్నంత కాలం అద్దేపల్లీ బ్రతికే ఉంటాడు. ఆయన అందించిన స్ఫూర్తిని, రచనల్ని మనముందు తరాలకి అందించేందుకు ఏదోకటి చేసి ఆయన 'చిరంజీవి'ని చెయ్యవలసిన బాధ్యత ఇప్పుడు మనందరిమీదుంది.

**- చలపాక ప్రకాష్, సంపాదకుడు**

**మంచిమాట: విమర్శించే ప్రతివారికి సమాధానం చెప్పాల్సిన పనిలేదు. మనం సాధించిన విజయాలే వారికి సమాధానాలు చెబుతాయి. - మార్టిన్ లూథర్‌కింగ్**

# 8వ 'సోమేపల్లి' సాహితీ పురస్కార జాతీయస్థాయి చిన్న కథల పోటీ ఫలితాలు

సోమేపల్లి హనుమంతరావుగారి స్మృత్యర్థం ఇటీవల రమ్యభారతి సాహిత్య త్రైమాసపత్రిక ఆధ్వర్యంలో నిర్వహించిన 8వ జాతీయస్థాయి చిన్న కథల పోటీలకు రచయితలనుండి విశేష స్పందన వచ్చింది. ఈ పోటీలకు మొత్తం 123 కథలు పరిశీలనకు వచ్చాయి. వాటిలో ఈ క్రింది ఉత్తమ రచనలను ఎంపిక చేయడం జరిగింది.

**2500/- పొందిన ప్రథమస్థాయి సోమేపల్లి పురస్కారం: 'ఇది కథ కాదు'**
**రచన: సి.ఎన్.చంద్రశేఖర్ (చిత్తూరు)**

**1500/- పొందిన ద్వితీయస్థాయి పురస్కారం: 'ఫలక్'**
**రచన: బి.కళాగోపాల్ (నిజామాబాద్)**

**1000/- పొందిన తృతీయస్థాయి పురస్కారం: 'కొత్త బంధం'**
**రచన: రాచమళ్ళ ఉపేందర్ (ఖమ్మం)**

**500/- చొప్పున ప్రోత్సాహక బహుమతులు పొందిన కథలు:**
**మొలుగు కమలాకాంత్ (విజయవాడ) రచన: 'అలజడి వాన',**
**సింహప్రసాద్ (హైదరాబాద్) రచన: ఆశావహం',**
**డా॥ అల్లంశెట్టి చంద్రశేఖరరావు (పొందూరు) రచన: 'పొడుగు చేతులు',**
**కె.రామమోహన్ (ప్రొద్దుటూరు) రచన: 'మేఘ సందేశం'** ఎన్నికైనాయి.

బహుమతి కథలు రమ్యభారతిలో వరుసగా ప్రచురింపబడతాయి. ఆ తర్వాత 'సోమేపల్లి పురస్కార కథలు-2' సంకలనంలో కూడా ప్రచురింపబడతాయి. ఈ పోటీలకు ప్రముఖ రచయిత **కాట్రగడ్డ దయానంద్ న్యాయనిర్ణేతగా** వ్యవహరించారు. వారికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు. విజేతలకు అభినందనలు. పోటీలో పాల్గొని విజయవంతం చేసిన రచయితలకు.. సహకరించిన ప్రతిఒక్కరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాము. **- సంపాదకులు**



# పాఠకుల హృదయాలను చేరేదే మంచి కథ

**- గజల్ శ్రీనివాస్**

"**క**థా వస్తువు, విషయం కంటే పాఠకులను అలరించేలా తీర్చిదిద్దగలిగే కథనమే గొప్పదని, కథనం బాగా లేకపోతే కథ పాఠకుడిని చేరుకోలేదని" ప్రముఖ గజల్ గాయకులు 'గజల్ మాస్ట్రో' గజల్ శ్రీనివాస్ పేర్కొన్నారు. జనవరి 26న విజయవాడలోని ప్రెస్‌క్లబ్‌లో రమ్యభారతి సాహిత్య త్రైమాసపత్రిక ఆధ్వర్యంలో జరిగిన 8వ జాతీయ చిన్న కథల పోటీలలో విజేతలకు సోమేపల్లి సాహితీ పురస్కారాల ప్రదానోత్సవ సభలో ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. "ఏ సాహిత్య ప్రక్రియ అయినా ప్రజలకోసం రావాలని, అదే చాలా కాలం నిలుస్తుందని, ఈ సందర్భంగా ఉత్తమ కథలు సమాజానికి అందించాలన్న సదుద్దేశంతో ప్రారంభించి, జాతీయ స్థాయిలో రచయితలను ప్రోత్సహిస్తున్న సోమేపల్లి పురస్కార కమిటీని ఈ సందర్భంగా గజల్ శ్రీనివాస్ అభినందించారు.

సాహితీవేత్త గుమ్మా సాంబశివరావు తన అధ్యక్ష ఉపన్యాసంలో "పోటీల వల్ల ప్రతిభకు ప్రోత్సాహం లభిస్తుందని" అభిప్రాయ పడగా, గౌరవ అతిథిగా పాల్గొన్న అభ్యుదయ రచయితల సంఘం జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ తెలుగు కథ పరిణామ క్రమాన్ని విశదీకరించారు. ఇంకా ఈ సభలో అవార్డు వ్యవస్థాపకులు సోమేపల్లి వెంకటసుబ్బయ్య, ప్రముఖ పారిశ్రామికవేత్త అంబటి మధుమోహనకృష్ణ, ఆకాశవాణి విజయవాడ కేంద్రం సంచాలకులు శ్రీమతి ముంజులూరి కృష్ణకుమారి, పన్నాల సుబ్రహ్మణ్యభట్టు, ది బెజవాడ బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు కె.జె.ఎన్.ప్రసాద్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. సభ ప్రారంభంలోనే సోమేపల్లి సాహితీ పురస్కార గ్రహీతలైన విజేతలు **సి.ఎన్.చంద్రశేఖర్ (చిత్తూరు), రాచమళ్ళ ఉపేందర్-ఖానాపురం**

**వార్త: జనవరి 31న విజయవాడలో 'రమ్యభారతి సాహిత్య వేదిక' ఆధ్వర్యంలో బండికల్ల రవికుమార్ దీర్ఘ కవితా సంపుటి 'భిక్షాపాత్ర' ఆవిష్కరణ సభ జరిగింది.**

**(హవేలి) , మొలుగు కమలాకాంత్ (విజయవాడ), కె.రామమోహన్ (ప్రొద్దుటూరు)లకు** నగదు బహుమతులతోపాటు శాలువా, మెమెంటో, ప్రశంసా పత్రాలతో ఘనంగా సత్కరించారు. ఇదే వేదికపై ప్రముఖ రచయిత్రి ఎం.బి.డి.శ్యామల 'ఆలాపన' గజల్ సీడి ని గజల్ శ్రీనివాస్ ఆవిష్కరించారు. రమ్యభారతి సంపాదకులు చలపాక ప్రకాష్, కవి కోసూరి రవికుమార్, షేక్ సుభానీ కార్యక్రమాన్ని నిర్వహించారు.





**సి.ఎన్.చంద్రశేఖర్ (చిత్తూరు), రాచమళ్ళ ఉపేందర్-ఖానాపురం**





**మొలుగు కమలాకాంత్ (విజయవాడ), కె.రామమోహన్ (ప్రొద్దుటూరు)లను సత్కరిస్తున్న అతిథులు.**

**క్రింది చిత్రంలో సభకు విచ్చేసిన ప్రేక్షకులు, ఎం.బి.డి.శ్యామల 'ఆలాపన' గజల్ సి.డి ఆవిష్కరణ దృశ్యం.**





వార్త: నవంబర్ 18న విజయవాడలో రమ్యభారతి, సరసభారతి, మల్లెతీగ సాహిత్య వేదికల సంయుక్త ఆధ్వర్యంలో 'నవ్యాంధ్ర ప్రదేశ్ నవనిర్మాణం' అంశంపై కవిసమ్మేళనం జరిగింది.

**చలపాక ఈశ్వరమ్మ స్మారక పోస్ట్‌కార్డు కథల పోటీలలో**

**ప్రోత్సాహక బహుమతి పొందిన కథ**

# అతడు కవరేజీ ఏరియాలో లేదు

**- కిలపర్తి దాలినాయుడు**

"అమ్మా... బాగున్నావా... హైదరాబాద్‌లో మీకు ఇల్లు దొరికిందా... అల్లుడు చింతల్‌ల్లో... ఉద్యోగం బాగుందో... కష్టంగా ఉందో... ఒక్క ముక్క ఫోన్ చెయ్యలేదు... అక్కడ అద్దె ఎక్కువేనటగదా ఇళ్లకి... పొదుపుగా కాపురం చేసుకో... చెల్లి బాగా చదువుతుంది. ఎక్కువ ఫీజులు తీసుకున్నా, ఆ బడిలో దాందే ఫస్టట. అమ్మ దగ్గు ఎక్కువయ్యింది. అక్కడకే తీసుకొద్దామనుకుంటున్నా. పొలంకి రావడం మానేసింది. ఇంటిపన్లు చెయ్యలేక పోతుంది. ఉన్న ఒక ఎకరంలో నీ పెళ్ళికి అర ఎకరా అమ్మక తప్పలేదు. వ్యవసాయం మదుపులకు, నీ పెళ్ళికి చేసిన అప్పులు.. నా ప్రాణం ఉండగా తీర్చేస్తాను. నువ్వు బెంగపెట్టుకో...." ఫోను ఆగింది.

సీత నాన్నకి తిరిగి ఫోను చేసింది. ఎంతకీ కలవలేదు. ఈ ఫోను చేసిన వ్యక్తి కవరేజీ ఏరియాలో లేరు అంటూ వస్తుందే తప్ప, సీతకు తిరిగి ఫోను చెయ్యడం కుదరలేదు. తానూ మాట్లాడనే లేదు. హైదరాబాద్‌లో పెద్ద కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడని చెబితే... ఎక్కువ కట్నం ఇచ్చి పెళ్లి చేసారు. అది మోసమని.. రోజువారి కూలీ అని నాన్నకు చెప్పే లోపే ఫోన్ కట్టైపోయింది. కుర్రాడికి వ్యసనాలున్నాయి. కొత్తగా పెళ్ళైనా అనుమానం... కొట్టడం.. కన్నీళ్ళు పెట్టుకొంది సీత.

..... ...... ......

మరుసటిరోజు పేపరు చదువుతున్న సీతకు ఒక వార్త దగ్గర కళ్ళాగిపోయాయి. అప్పులు బాధపడలేక నిన్నరాత్రి ఆత్మహత్య చేసుకున్న రైతు... పొలంలో ఎవరూలేని సమయంలో ఇది జరిగింది. సీత గగ్గోలు పెట్టి ఏడ్చింది... వాళ్ళ నాన్న ఫోటోచూసి.

"ఔను! ఇప్పుడతడు "కవరేజీ ఏరియాలో లేదు....".

**రచయిత చిరునామా: కిలపర్తి దాలినాయుడు**, టీచర్,

35-118, వెల్లంకి వీధి, సాలూరు- 535 591 విజయనగరం జిల్లా

వార్త: నవంబర్ 14 నుండి 21 వరకు విజయవాడలో ఠాగూర్ గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా జరిగాయి.

కార్డు కథ

# టోకెన్

**- డా॥ దుట్టా శమంతకమణి**

**డో**ర్ తీయగానే చల్లగాలితో పాటుగా "టోకెన్ తీసుకోండి" అన్న మాట ఆహ్లాదంగా అన్పించాయి శ్యామలకు. కారణం ఓ నెల క్రిందట జరిగిన సంఘటన.

శ్రావణ శుక్రవారం, నగలు విడిపించి, మెడలో వేసుకోవాలన్న కోర్కెతో బ్యాంకుకి వచ్చే విషయం, సమయం ముందే ఫోన్‌లో చెప్పి బయలుదేరిందామె.

"చెక్ ఇస్తారా లేక క్యాష్ కడతారా?" అన్న క్లర్క్‌తో "క్యాష్ కౌంటర్లో కట్టిరానా?" అంది.

"మీరు రశీదు ఇవ్వగానే బంగారం ఇచ్చేస్తాం మేడమ్" అంటూ చిర్నవ్వు నవ్వాడతను. అదో ప్రైవేట్ బ్యాంక్. వినియోగదారులతో సత్సంబంధాలు నెలకోల్పుతారు ఉద్యోగులు.

మహిళలకు ప్రత్యేక లైను లేని కారణంగా అందరితోపాటు లైనులో నిలబడింది. పదిమంది తర్వాత ఆమెకు అవకాశం వచ్చింది. చేయి ముందుగా జరిపేలోపు ఆమె భుజం మీద నుంచీ ఓ చేయి గ్లాస్ విండోలోకి వెళ్ళిపోయింది. పూర్వ పరిచయం గాబోలు క్యాషియర్ నవ్వుతూ ఆ డబ్బు అందుకున్నాడు. తనను తాకుతూ తన అవకాశాన్ని బలవంతంగా లాక్కున్న ఆ వ్యక్తిపై కోపంతో విసురుగా తలత్రిప్పిందామె.

రాష్ట్రంలో పేర్గాంచిన రచయిత, చిన్న పత్రిక సంపాదకుడతను. రచనల్లో ఆదర్శం ప్రవర్తనలో చూపని అతన్ని తిట్టడమా? తాను రచయిత్రి కాబట్టి భవిష్యత్తుని దృష్టిలో ఉంచుకుని మౌనంగా ఉండటమా? అవతలి వ్యక్తి సామాజిక హోదానుబట్టి మన సహజ స్వభావం దెబ్బతింటే నిజమైన వ్యక్తిత్వమా?

"మేడమ్" అన్న క్యాషియర్ పిలుపుకు ఈలోకంలోకి వచ్చిన శ్యామల ఆయననే అడిగి ఓ తెల్లకాగితం తీసుకుంది.

"సమయం అందరికీ ఒక్కటే. కొన్ని పద్ధతులు ప్రవేశపెడితే మహిళల గౌరవాన్ని కాపాడిన బ్యాంకుగా పేరొస్తుంది" అంటూ ఉత్తరాన్ని బ్యాంకు మేనేజర్‌కి, హెడ్డాఫీసుకు మెయిల్ పెట్టిన ఫలితమే నేటి 'టోకెన్ పద్ధతి". ❁

**రచయిత్రి చిరునామా:** డా॥ దుట్టా శమంతకమణి,
డోర్ నెం. 16-2-9/1, లక్షణరావు వీధి, పూర్ణానందం పేట, విజయవాడ- 520 003.
ఫోన్ నెం. 9491962638

**వార్త: జనవరి 25న ఉయ్యూరులో గబ్బిట దుర్గాప్రసాద్ రచన 'కెమోటాలజి పిత కొలచల సీతారామయ్య' పుస్తకావిష్కరణ సభ జరిగింది.**

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Ramyabharathi+November+2015+to+January+2016**

* * *